GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 105 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 24-12-2024 | పేజీలు : 3

## శ్రీతేజ్‌కు మైత్రీ మూవీస్ రూ.50లక్షల చెక్కు

• ఇంటిపై దాడిని ఖండించిన కోమటిరెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 23,డిసెంబర్ 23, హైదరాబాద్ బ్యూరో :**



సంధ్య థియేటర్లో జరిగిన ఘటన అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలను చేసి రాద్ధాంతం చేయడం మానుకోవాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సికింద్రాబాద్? కిమ్స్ హాస్పిటల్?లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్?ను పుష్ప సినీ నిర్మాత నవీన్?తో కలసి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. మైత్రి మూవీ క్రియేషన్స్ తరఫున నిర్మాత నవీన్, శ్రీతేజ్? కుటుంబానికి 50 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. అల్లు అర్జున్? ఇంటిపై దాడి ఘటనపై ఆయన స్పందించారు.అల్లు అర్జున్? ఇంటిపై దాడి ఘటనను ఖండిస్తున్నా : అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సినీ హీరోల, నిర్మాతల ఇళ్లపై దాడి చేయడం, వ్యక్తిగతంగా దూషించడం సరికాదన్నారు. అలా చేస్తే చర్యలు తప్పవని, చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం మానుకోవాలన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో పోలీసు శాఖ చూసుకుంటుందని అన్నారు.

# తమిళనాడులో వ్యూహం మార్చిన బీజేపీ



**తెర వెనక ఉండి శత్రువుని పడగొట్టాలి**
**విజయ్ పార్టీ ఎటువైపు**

**టీ మీడియా, డిసెంబర్ 23,రాజకీయ ప్రతినిధి:**

మనం శత్రువుని నేరుగా ఢీ కొట్ట లేనప్పుడు.. శత్రువు శత్రువుతో కలిసి అనుకున్నది సాధించాలి.. అది కుదరకపోతే తెర వెనక ఉండి ప్రధాన శత్రువుని పడగొట్టాలి అంటే అందుకు సరైన వ్యూహం అనుసరించాలి.. తమిళనాడులో ప్రస్తుతం బిజెపి ఇదే వ్యూహంతో ముందుకు వెళుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో పరాభవంతో నేర్చిన గుణపాఠాలతో.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే పక్కా వ్యూహాలతో ముందుకు వెళుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో డీఎంకే, ఏడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా తృతీయ కూటమిగా బరిలో నిలిచిన బీజేపీ.. అనుకున్న ఫలితాలను రాబట్టలేక చతికిలబడింది.తమిళనాడులో కొన్ని దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలే అధికారాన్ని చేజిక్కించుకుంటున్నాయి. అందులోనూ డీఎంకే, ఏడీఎంకే ఈ రెండు ప్రధాన పార్టీలుగా కూటమిలుగా ఏర్పడి దశాబ్దాలుగా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలను కాదని మిగిలిన పార్టీలు కొన్ని కూటమిగా ఏర్పాటై అధికారాన్ని పొందాలని చూసినా అది సాధ్యపడలేదు. తమిళనాడులో అన్నాడీఎంకే బిజెపి 'బి' టీమ్ గా ఉందనేది పెద్ద చర్చ.. 2016-2021 మధ్య ఎడిఎంకే అధికారంలో ఉన్న ఐదేళ్లు బిజెపికి పూర్తి మద్దతుగా నిలిచింది. తమిళనాడులో ద్రవిడ పార్టీలను కాదని జాతీయ పార్టీలను ఆదరించిన పరిస్థితి గత నాలుగు దశాబ్ధాల కాలంలో ఎన్నడూ లేదు. ఐదేళ్లపాటు బీజేపీకి దగ్గరగా ఉందన్న కారణంగా ఏడిఎంకేకి పెద్ద నష్టమే జరిగింది.లోక్‌సభ ఎన్నికల్లో అన్నా టీఎంకేకి బిజెపి దూరంగా జరిగి తృతీయ కూటమి ఏర్పాటుచేసినా ఏమాత్రం ఫలితం తగ్గలేదు. ఇటీవల నటుడు విజయ్ సొంత రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత తమిళనాడులో రాజకీయ ముఖచిత్రం కొద్దికొద్దిగా మారుతోంది. విజయ్ పార్టీ విధానాలను ప్రకటించే క్రమంలో తమిళనాడులో ఇప్పటివరకు ప్రధాన రాజకీయ పార్టీలు మిత్రపక్షాలకు అధికార భాగస్వామి కల్పించలేదని తాము అధికారంలోకి వస్తే దాన్ని నెరవేరుస్తామని ప్రకటించడంతో రాజకీయంగా చర్చ మొదలైంది. అటు ప్రస్తుతం డీఎంకే కూటమిలో ఉన్న తిరుమావళవన్ సారధ్యంలోని విడుదలై చిరుత్తై కట్చి (%ఎజఖ%) విజయ్ ప్రస్తావించిన అంశంపై ఆశగా ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే మరికొన్ని రాజకీయ పార్టీలు విజేయ్ తో కలిసి నడిస్తే ఒకవేళ అధికారంలోకి వస్తే తమకు కూడా అధికార భాగస్వామ్యం ఉంటుందన్న అభిప్రాయంలో ఉన్నాయి. ఇక్కడే బిజెపి తన వ్యూహానికి పదును పెట్టినట్టు తెలుస్తోంది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేని ఓడించడమే లక్ష్యంగా పొత్తులు ఉంటాయని ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కే. అన్నామలై ప్రకటించారు.ప్రస్తుతం డీఎంకేలో భాగస్వామిగా ఉన్న వీసీకే కార్యకర్తలు అధికారంలో తమ పార్టీ భాగస్వామ్యం కావాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు. డీఎంకే ప్రభుత్వంలో వీసీకేకి కూడా ప్రతినిధ్యంకల్పించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అధికారంలో తమకు భాగస్వామ్యం కల్పించాలని వీసీకే అధినేత తిరుమావళవన్ స్వయంగా కోరినా ఫలితం లేకపోయింది. డీఎంకే మాత్రం ఈ డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల వరకు డీఎంకే తీరును ఎండగడుతూ వచ్చిన వీసీకే కీలక నేత ఆదవ్ అర్జున.. ఆ పార్టీని వీడారు. ఆయన విజయ్‌కి సన్నిహితుడని.. త్వరలోనే ఆ పార్టీలో చేరుతారన్న ప్రచారం కూడా ఉంది. డీఎంకేలా కాకుండా అధికారంలో ఇతర పార్టీలకు భాగస్వామ్యం కల్పించే విషయంలో ఏడీఎంకే సానుకూలంగా ఉంది. అందుకే చిన్నాచితక పార్టీలు ఆ పార్టీ వైపు చూస్తున్నాయి.ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే గురించి విజయ్ పెద్దగా ఎక్కడా మాట్లాడలేదు. దీంతో విజయ్ ఈసారి ఏడీటీఎంకేతో పొత్తు పెట్టుకోవడం దాదాపు ఖాయం అయిందన్న సంకేతాలు కూడా ఉన్నాయి. అలాగే ఏడిఎంకే పార్టీకి దూరమైన దివంగత జయలలిత సన్నిహితురాలు శశికళ , శశికళ మేనల్లుడు దినకరన్, మరో

మిగతా 3లో..

# సీఎంను కలిసే యోచనలో తెలుగు సినీ ప్రముఖులు

• టికెట్ల ధర, బెనిఫిట్ షోల చర్చించే అవకాశం

**టి మీడియా, డిసెంబర్ 23, హైదరాబాద్ బ్యూరో:**



సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో తెలుగు సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే యోచనలో ఉన్నారు. ఈ మేరకు నిర్మాణ నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలు, బెనిఫిట్ షోలపై చర్చిస్తామని నాగవంశీ అన్నారు. నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకూ మహారాజ్'. సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ సినిమా నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ సినిమా విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా అని అడగ్గా ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ అపలేరని ఈసారి నుంచి కస్త జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఒక సినిమా ఎన్నో థియేటర్లలో రిలీజ్ అవుతుందని, ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలం అన్నవారు ఒకవేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా అని తెలిపారు. వారి పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటామని, జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు.

**సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నా: సీఎం రేవంత్‌రెడ్డి**

అలాగే సినిమా ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది కదా అని ప్రశ్నించగా తాను డబ్బు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తానన్నారు. ఇండస్ట్రీకి ఏపీ గవర్నమెంట్ నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చెబుతూనే ఉన్నారు. అలానే అప్పటి నుంచి రిలీజ్ అయిన సినిమాలకు కూడా ఆయన సపోర్టు చేస్తునే ఉన్నారని తెలిపారు.సంధ్య థియేటర్ ఘటన దాని తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.

ఈ క్రమంలో కొత్త సినిమాలకు టికెట్ రేట్లు పెంచేది లేదని, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇవ్వమని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో చిత్ర పరిశ్రమ వర్గాలు ఒక్కసారిగా షాకయ్యాయి. మరో 20 రోజుల్లో సంక్రాంతి సందర్భంగా వరుస సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇందులో భారీ బడ్జెట్, అగ్ర కథానాయకుల సినిమాలు ఉండటంతో వాటి వసూళ్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశముంది.

# ప్రతి రూపాయి పది కాలాలు ఉపయోగపడాలి

• కృష్ణా జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం
• రోడ్డు పనులు నాణ్యతను పరిశీలిన

**టీ మీడియా, డిసెంబర్ 23,గుడివాడ:**





కృష్ణా జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం తాగునీటి చెరువు, వాటర్ వర్క్స్ ను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటిని శుద్ధి చేసే విధానాన్ని కలెక్టర్ బాలాజీ పవన్?కు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వ్యవస్థ - రక్షిత జలాలు అందించడమే లక్ష్యం అధికారులు చెప్పిన లేయర్లకు తగ్గట్లుగా రోడ్డు వేస్తున్నారా? లేదా ? అన్నది రోడ్డును తవ్వించి మరీ వన్ కల్యాణ్ పరిశీలించారు. రోడ్డును అర మీటరు లోతు వరకు తవ్వించి లేయర్లు మొత్తం పరిశీలించారు. గ్రావెల్?తో పాటు తారు సమపాళ్లలో ఉన్నాయా? అన్నది చూసి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నాణ్యత విషయంలో రాజీ పడవద్దు అని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకొని ఏమైనా నాణ్యత విషయంలో తేడాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా ఖజానా నుంచి ఖర్చుపెట్టే ప్రతి రూపాయి ప్రజలకు పది కాలాలపాటు ఉపయోగపడేలా ఉండాలి అన్నదే తమ అభిమతమని పవన్ కల్యాణ్ చెప్పారు.

# 'అల్లు అర్జున్ చెప్పింది అబద్ధం

• శ్రీతేజ్‌కు ఇచ్చింది రూ.10లక్షలే
• ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత

**టి మీడియా, డిసెంబర్ 23, హైదరాబాద్ బ్యూరో:**




బాలుడు శ్రీతేజ్ ట్రీట్‌మెంట్ ఖర్చులను ప్రభుత్వమే చూస్తోందన్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాతవిలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య కార్పోరేషన్? ఛైర్‌పర్సన్ కల్వ సుజాత : సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మరణించిన రేవతి అనే మహిళ ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వారని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్?పర్సన్ కల్వ సుజాత తెలిపారు. రేవతి మరణించడం బాధాకరమని అన్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ తల్లిని కోల్పోవడం పట్ల తన సంతాపాన్ని తెలిపారు. ఆ బాలుడి, కుటుంబం బాధ ఎన్ని కోట్లు ఇచ్చిన తీర్చలేనిదని అన్నారు. నటుడు అల్లు అర్జున్ శ్రీతేజ్?కు? చికిత్స చేయిస్తున్నామని పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. ఆయన ప్రెస్? మీట్?లో చెప్పినవన్నీ

మిగతా 3లో..



# ఒకటిన్నరేళ్లలో 10లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

• ఇదొక భారీ రికార్డ్: ప్రధాని మోదీ

**టి మీడియా, డిసెంబర్ 23, ఢిల్లీ :**

గత ఏడాదిన్నర కాలంలో తమ ప్రభుత్వం యువతకు దాదాపు 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని, ఇది ఒక భారీ రికార్డు అని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇంతకు ముందు ఏ ప్రభుత్వ హయాంలో ఇలా 'మిషన్ మోడ్'లో ఉద్యోగ కల్పన జరగలేదని విమర్శించారు. దేశంలోని యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా ఉపయోగించుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని తెలిపారు.ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం ద్వారానే సాధ్యమని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. రోజ్?గార్ మేళాలో భాగంగా కొత్తగా నియమైతులైన 71వేల మంది ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం అందించారు. వారికి శుభాకాంక్షలు చెబుతూ యువతను ఉద్దేశించి మాట్లాడారు.రోజ్‌గార్ మేళా ద్వారా మేం నిరంతరం కృషి చేస్తున్నాం. నేడు 71,000 మందికి పైగా యువత కొత్త ఉద్యోగులుగా నియమితులయ్యారు. గత 1.5 సంవత్సరాల్లో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను అందించింది. ఇది ఒక భారీ రికార్డు. నిజాయితీ, పారదర్శకతతో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందుతున్నారు" అని మోదీ తెలిపారు2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మిస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. మేం ఆ ప్రతిజ్ఞను విశ్వసిస్తున్నాం. ఎందుకంటే దేశంలోని ప్రతి విధానం, నిర్ణయంలో ప్రతిభావంతులైన యువత పాత్ర ఉంది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, డిజిటల్ ఇండియా- ఇలా ప్రతి ఒక్కటి యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించిన కార్యక్రమాలే" అని ప్రధాని మోదీ చెప్పారు.జాబ్? రిక్రూట్‌మెంట్‌లో అధిక సంఖ్యలో మహిళలు ఉన్నారని పేర్కొన్న మోదీ, వారు ప్రతి రంగంలో స్వయం ప్రతిపత్తిని సాధించడం తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలకు 26 వారాల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారి కెరీర్‌లో ఎంతో దోహదపడిందని చెప్పారు. పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన ఇళ్లల్లో మహిళలే ఎక్కువ మంది యజమానులని ఆయన వెల్లడించారు.

# ప్రోత్సహిస్తే వారు మారతారు

• విధుల్లోకి ట్రాన్స్ జెండర్లు

**టీ మీడియా, డిసెంబర్ 23,డిసెంబర్ 23, హైదరాబాద్ బ్యూరో :**




దేశంలో ఎక్కడా లేని విధంగా శిక్షణ ఇచ్చి ట్రాన్స్ జెండర్లకు ఉద్యోగాలు కల్పించిన తెలంగాణ ప్రభుత్వం. శారీరక మార్పుల కారణంగా ట్రాన్స్ జెండర్లను కుటుంబ సభ్యులు, సమాజం చిన్నచూపు చూస్తోంది. దీంతో వారు కూడా మనుషులేనని.. వారికి తగిన అవకాశం కల్పిస్తే వారు కూడా ప్రతిభ చూపుతారని తెలంగాణ ప్రభుత్వం కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టింది. దేశంలో ఎక్కడా లేని విధంగా ట్రాన్స్‌జెండర్లకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించామని, అంకిత భావంతో పనిచేస్తే రానున్న రోజుల్లో ఇతర శాఖల్లో ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంటుందని సిపి సివి ఆనంద్ అన్నారు.ఈ ప్రయోగం విజయవంతమైతే దేశంలోని వివిధ రాష్ట్రాలు కూడా ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలిస్తాయని చెబుతున్నారు. ఇప్పటి వరకూ ట్రాన్స్‌జెండర్లు పెళ్లిళ్లలో, దుకాణాల వద్ద డబ్బులు డిమాండ్ చేయడం, వ్యభిచారం చేయడం గమనించామని, వారికి సరైన అవకాశాలు లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. గౌరవప్రదంగా సంపాదించుకునే అవకాశం కల్పిస్తే వారు మారుతారని భావించిన సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. సమాజంలో వారు గౌరవ ప్రదంగా జీవించే విధంగా ప్రత్యేకంగా జీవో తెచ్చారని సిపి అన్నారు. ముందుగా ట్రాఫిక్ విభాగంలో హెూంగార్డు స్థాయిలో వీరి సేవలను వినియోగించుకుంటున్నామని చెప్పిన సిపి ఆనంద్ శిక్షణ పూర్తి చేసుకున్న ట్రాన్స్ జెండర్లను విధులు కేటాయించినట్లు తెలిపారు.



## తిరుమలలో సులభంగా వసతి

• టీటీడీ కీలక నిర్ణయం

మిగతా 3లో..

# మహిళల ఛాంపియన్‌షిప్ విజేతగా ఆసీస్

• మూడో ప్లేస్‌లో భారత్

**టి మీడియా, డిసెంబర్ 23, క్రీడా ప్రతినిధి :**

ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్ టైటిల్?ను ఆస్ట్రేలియా దక్కించుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో 75 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దీంతో ఐసీసీ మహిళల ఛాంపియన్ షిప్ టైటిల్?ను ఆసీస్ దక్కించుకుంది. 24 మ్యాచుల ఐసీసీ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పాయింట్లు సాధించి మూడోసారి ఆసీస్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ క్రమంలో పాయింట్ల పట్టికలో భారత్ ఎన్నో ప్లేస్‌లో ఉంది ఇతర జట్ల పరిస్థితి ఏంటి? తదితర విషయాలు తెలుసుకుందాం.



**మూడో ప్లేస్‌లో భారత్**

ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ మూడో స్థానానికి చేరుకుంది. విండీస్?పై తొలి వన్డేలో ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో భారత్ 24 మ్యాచుల్లో 15 విజయాలను నమోదు చేసి 32 పాయింట్ల సాధించింది. ఈ క్రమంలో పాయింట్ల పట్టికలో మూడో ప్లేస్?లో నిలిచింది.

**మహిళల క్రికెట్‌ను విస్తరించేందుకే!**

మహిళా క్రికెట్‌ను మరింత విస్తరించి అభివృద్ధి చేసేందుకు ఐసీసీ ప్రతి మూడేళ్ల సీజన్ కోసం వన్డే ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తోంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో తొలి ఆరు స్థానాల్లో నిలిచిన జట్లు వన్డే ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా క్వాలిఫై అవుతాయి. ఒకవేళ టాప్ -6లో లేకపోతే క్వాలిఫయర్ మ్యాచ్‌లను ఆడి అందులో అర్హత

# తిరుమలలో సులభంగా వసతి

- టీటీడీ కీలక నిర్ణయం

**టీ మీడియా, డిసెంబర్ 23,తిరుమల :**
శ్రీవారి భక్తులు సులభంగా వసతి పొందేలా టీటీడీ మరిన్ని చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తిరుమలలోని జీఎన్?సీ సబ్ ఎంక్వైరీ కార్యాలయాలను ఆధునీకరించింది. కరెంట్ బుకింగ్ కింద గదులు పొందే భక్తులు ఇబ్బందులు పడకుండా సబ్ ఎన్క్వైరీలో నగదు చెల్లించి వసతి సౌకర్యం పొందవచ్చని ఈవో తెలిపారు.శ్రీవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే సామాన్యభక్తులకు సులభంగా వసతి పొందేలా చర్యలు చేపట్టామని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. ఇందులో భాగంగా ఇటీవల ఆధునీకరించిన జీఎన్?సీ సబ్ ఎంక్వైరీ కార్యాలయాన్ని అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, జేఈఓ గౌతమి, సీవీఎస్?వో శ్రీధర్?తో కలిసి ఈవో శ్యామలరావు పూజ చేసి ప్రారంభించారు. తిరుమలలోని అన్ని వసతి గదులు, విశ్రాంతి గృహాలు వద్ద సర్వే చేపట్టి మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తిరుమలలోని 42 సబ్? ఎంక్వైరీ ఆఫీసులను ఆధునీకరిస్తున్నామన్నారు.కరెంట్ బుకింగ్ కింద గదులు పొందే భక్తులు ఇబ్బందులు లేకుండా వారు పొందిన కాటేజీకి



సంభందించిన సబ్ ఎంక్వైరీలో నగదు చెల్లించి వసతి సౌకర్యం తీసుకునే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈవో చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి, ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరి చేసుకుంటూ భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయం కల్పించడమే తమ లక్ష్యమని అదనపు ఈవో వెంకయ్య చౌదరి చెప్పారు. గదుల కరెంట్ బుకింగ్?లో సెంట్రల్ ఎంక్వైరీ ఆఫీసుపై అధిక భారం పడుతుండటంతో గదుల కేటాయింపు ప్రక్రియను డీసెంట్రలైజ్ చేసినట్లు చెప్పారు. సబ్ ఎంక్వైరీ ఆఫీసుల వద్ద గదులు పొందడం, ఖాళీ చేయడం సులభతరమవుతుందని తెలియజేశారు.శ్రీవారి భక్తుల కోసం ఛాట్‌బాట్: మరోవైపు భక్తులకు అందుబాటులోకి తెస్తామన్నారు. భక్తుల సంఖ్యను కచ్చితంగా లెక్కించేందుకు ఫేస్ రెకగ్నిషన్ టెక్నాలజీని అందించేందుకు రిలయన్స్ ముందుకొచ్చిందని వెల్లడించారు. ఇందులో గూగుల్‌కూ భాగస్వామ్యం కల్పిస్తామన్నారు.ఎస్ఎస్‌డీ, ఎస్ఈడీతో పాటు వర్చువల్ క్యూలైన్‌లో భక్తులకు సేవలు అందించి దర్శన టైమింగ్‌ను తగ్గించేందుకు ముగ్గురు టీసీఎస్ ఎక్స్?పర్ట్?లను ఆరు నెలలపాటు టిటీడీలో ఉంటూ పరిశీలించాలని ఆహ్వానించామని వెల్లడించారు. మాడవీధుల్లో మరింతమంది భక్తులకు శ్రీవారి వాహనసేవల దర్శనం కల్పించడంపై ఆగమ సలహామండలి అనుమతితో పరిశీలిస్తున్నామని ఈఓ శ్యామలరావు వివరించారు.సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సాంకేతికతను వినియోగించుకుంటామని ఈవో తెలిపారు. ఛాట్‌బాట్‌ను

# క్రిస్మస్ స్పెషల్ "మష్రూమ్ 65"

- టేస్ట్ అదుర్స్

**టి మీడియా, డిసెంబర్ 23,ఆహారప్రతినిధి :**
శాకాహారులకు మాంసకృత్తులు అందించే పదార్థాల్లో పుట్టగొడుగులు కూడా ఒకటి. అయితే చాలా మంది ఎప్పుడో ఒకసారి వీటిని తింటుంటారు. అది కూడా రెస్టారెంట్స్, హొటల్స్‌కు వెళ్లినప్పుడు మాత్రమే ట్రై చేస్తుంటారు. ఎందుకంటే వీటిని ఇంట్లో ఎలా వండుకోవాలో తెలియదు. అయితే అలాంటి వారు మేము చెప్పే పద్ధతిలో ఓసారి పుట్టగొడుగుల 65 ప్రిపేర్? చేసుకోండి. టేస్ట్? అద్దిరిపోతుంది. ఎలాగో క్రిస్మస్, న్యూ ఇయర్ రాబోతున్నాయి. అలాంటి సమయాల్లో వీటిని ట్రై చేస్తే పార్టీ టైమ్‌కు పర్ఫెక్ట్ కాంబినేషన్?. మరి ఈ రెసిపీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఈ స్టోరీలో తెలుసుకుందాం..



**కావాల్సిన పదార్థాలు:**
మైదా - పావు కప్పు,కార్న్‌ఫ్లోర్ - పావు కప్పు,కారం- అర టేబుల్? స్పూన్?,ఉప్పు - 1 టీ స్పూన్?,అల్లం వెల్లుల్లి పేస్ట్? - అర టేబుల్? స్పూన్?,వాటర్? - పావు కప్పు,మష్రుఉమ్స్ -200 గ్రాములు,

**టాసింగ్ కోసం:**
నూనె - 3 టేబుల్ స్పూన్లు,వెల్లుల్లి తరుగు - 2 టేబుల్ స్పూన్లు,ఎండుమిర్చి - 2,పచ్చిమిర్చి - 2, ఉల్లిపాయ తరుగు - 2 టేబుల్? స్పూన్లు,కరివేపాకు - 2 రెమ్మలు,కారం - అర టేబుల్? స్పూన్,ఉప్పు - రుచికి సరిపడా,జీలకర్ర పొడి - 1 టీస్పూన్, ధనియాల పొడి - 1 టీ స్పూన్, గరం మసాలా- పావు టీ స్పూన్, పెరుగు - అర కప్పు,రెడ్ ఫుడ్ కలర్ - చిటికెడు(ఆప్షనల్?), కొత్తిమీర తరుగు - కొద్దిగా,నిమ్మరసం - అర చెక్క, తయారీ విధానం ముందుగా పుట్టగొడుగులను శుభ్రంగా కడిగి కట్? చేసుకుని పక్కన పెట్టాలి. ఓ బౌల్‌లోకి మైదా, కార్న్ ఫ్లోర్, కారం, ఉప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పావు కప్పు వాటర్? పోసి పిండిని దోశ పిండి మాదిరిగా కలుపుకోవాలి. ఆ తర్వాత కట్? చేసిన మష్రుఉమ్స్?ను ఆ బౌల్? వేసి ముక్కలకు పిండి పట్టేలా బాగా కోట్? చేసుకోవాలి.ఇప్పుడు స్టవ్? ఆన్? చేసి పాన్? పెట్టి డీప్ ఫ్రైకి సరిపడా నూనె పోసుకోవాలి. నూనె బాగా మరుగుతున్నప్పుడు కోట్ చేసిన మష్రుఉమ్స్ కొద్దికొద్దిగా వేసుకుని మంటను హై ఫ్లేమ్?లో పెట్టి పైన కోటింగ్ క్రిస్పీగా అయ్యేంతవరకు ఫ్రై చేసుకోవాలి. ఇలా అన్ని మష్రుఉమ్స్‌ను నూనెలో వేసి ఫ్రై చేసుకోవాలి. ఇలా అన్నింటిని వేయించుకుని పక్కన పెట్టుకోవాలి.ఇప్పుడు టాసింగ్ చేయాలి. అందుకోసం.. స్టవ్? ఆన్? చేసి పాన్? పెట్టి నూనె వేసి వేడి చేసుకోవాలి.ఆయిల్ హీటెక్కిన తర్వాత వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి తరుగు, ఎండుమిర్చి వేసి వెల్లుల్లి మెత్తగా అయ్యే వరకు ఫ్రై చేసుకోవాలి.ఆ తర్వాత ఉల్లిపాయ తరుగు, కరివేపాకు వేసి ఓ నిమిషం వేయించుకోవాలి. ఆ తర్వాత అందులోకి కారం, ఉప్పు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, గరం మసాలా వేసి జస్ట్ 30 సెకండ్స్ వేయించుకోవాలి.ఆ తర్వాత పెరుగు వేసి మంటను సిమ్?లో పెట్టి బాగా కలపాలి. పెరుగు బాగా కలిసిన తర్వాత స్టవ్?ను హైలో పెట్టి ఫుడ్ కలర్ వేసి కలిపి పెరుగు దగ్గరకు వచ్చేలా ఉడికించుకోవాలి.పెరుగు మిశ్రమం దగ్గర పడుతున్నప్పుడు ఫ్రై చేసిన మష్రుఉమ్స్? వేసి 30 సెకన్ల పాటు హై ఫ్లేమ్‌లో టాసింగ్ చేయాలి.ఆ తర్వాత కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లి మరోసారి టాస్? చేసిన తర్వాత వేడివేడిగా ప్లేట్?లోకి వేసి సర్వ్? చేసుకుని టమాట సాస్ లేదా గ్రీన్? చట్నీతో తింటే అద్దిరిపోవాల్సిందే.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**టీ మీడియా ,డిసెంబర్ 23, ఆత్మకూర్ :**
అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములకు అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి , టీపీసీసీ అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ , అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి , మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి , విష్ణు యాదవ్ , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమాన్ నాయక్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాష్ , అమరచింత మండలం మాజీ యువజన అధ్యక్షులు శ్యాం కుమార్ , అమరచింత పట్టణ మరియు మండలం భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



## తమిళనాడులో వ్యూహం మార్చిన బీజేపీ

(మొదటిపేజీ తరువాయి..)
బహిష్కృత నేత మాజీ సీఎం ఓ పన్నీర్ సెల్వం.. వీరందరిని మళ్లీ ఏడీటీఎంకు దగ్గర చేసేలా ప్రయత్నాలు ప్రచారం జరుగుతోంది. దీని వెనక బిజెపి ఉన్నట్టు తమిళనాడు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటుడు విజయ్ పార్టీ.. ఏడీఎంకేతో పాటు ఆ పార్టీకి దూరమైన ఈ ముగ్గురు నేతలు కలిస్తే డిఎంకేని కచ్చితంగా ఢీకొట్టడం సాధ్యపడుతుందని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. ఈ దిశగా తెర వెనుక కమలనాథుల మంత్రాంగం నడుపుతున్నట్టు పొలిటికల్ సర్కిల్లో డిస్కషన్ జరుగుతోంది. బిజెపి నేరుగా డీఎంకేను ఢీకొట్టగలిగే పరిస్థితి లేనందున.. మూడో కూటమిగా వెళ్తే డీఎంకేకే మేలు జరుగుతుందని కమలనాథులు భావిస్తున్నారు. అందుకే డీఎంకేను కొట్టేందుకు బలమైన ప్రతిపక్ష కూటమికి సహకరించడం ద్వారా తాము అనుకున్నది సాధించొచ్చని కమలనాథులు భావిస్తున్నారు

## మహిళల ఛాంపియన్‌షిప్ విజేతగా ఆసీస్


(మొదటిపేజీ తరువాయి..)
**ప్రతి జట్టు 24 మ్యాచ్‌లు ఆడాలి**
ఈ సీజన్‌లో ప్రతి జట్టూ 24 వన్డేలు ఆడాల్సి ఉంటుంది. అందులో ఎక్కువ పాయింట్లు సాధించిన జట్టుకు ఛాంపియన్‌షిప్ టైటిల్ దక్కుతుంది. ఒక్కో మ్యాచ్ గెలిస్తే 2పాయింట్లు, ఎలాంటి ఫలితం రాకపోతే ఒక పాయింట్ ఆయా జట్లకు లభిస్తాయి.తాజాగా జరిగిన మ్యాచ్?తో ఆసీస్ , న్యూజిలాండ్ తమ 24 వన్డేల కోటాను పూర్తి చేసుకున్నాయి. భారత్?కు ఇంకా 5, బంగ్లాకు 3, విండీస్ 5, ఐర్లాండ్?కు 3 మ్యాచ్‌లు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న పాయింట్ల ప్రకారం ఆసీస్?ను అధిగమించే అవకాశం మరే జట్టుకూ లేదు. దీంతో ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్ టైటిల్ ఆసీస్ దక్కించుకుంది.

**పాయింట్ల పట్టికలో టాప్ -6లో నిలిచిన టీమ్?లు**
ఆస్ట్రేలియా 24 మ్యాచుల్లో 18 విజయాలు సాధించింది. మూడు మ్యాచుల్లో ఎలాంటి ఫలితం రాలేదు. ఓవరాల్ లో 39 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది.ఇంగ్లాండ్ జట్టు 32 పాయింట్లతో రెండో ప్లేస్?లో ఉంది. 24 మ్యాచుల్లో 15 గెలుపొందింది. 7 మ్యాచుల్లో ఓడింది. రెండింట్లో ఎలాంటి ఫలితం రాలేదు.భారత్ 27 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. 19 మ్యాచుల్లో 13 విజయాలు సాధించగా, ఐదు ఓడిపోయింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది.దక్షిణాఫ్రికా 25 పాయింట్లతో నాలుగో ప్లేస్?లో నిలిచింది. 24 మ్యాచుల్లో 12గెలిచింది. 11 మ్యాచుల్లో ఓటమిపాలైంది.శ్రీలంక 24 మ్యాచుల్లో 9 గెలిచింది. మరో 11 మ్యాచుల్లో ఓడింది. దీంతో 22 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది.కివీస్ జట్టు 21 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. 24 మ్యాచ్ ల్లో 9 విజయాలు సాధించింది. 12 మ్యాచుల్లో ఓడింది.బంగ్లాదేశ్ (19 పాయింట్లు), వెస్టిండీస్ (14 పాయింట్లు) వెనుకబడినప్పటికీ ఇంకా ఆ జట్లకు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఆ వన్డేలను అన్నింటిని గెలిస్తే టాప్ - 6లోకి వచ్చే అవకాశం లేకపోలేదు. అప్పుడు శ్రీలంక, న్యూజిలాండ్‌కు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉంది.

**కివీస్‌పై ఆసీస్ విజయం**
కివీస్?తో జరిగిన మ్యాచులో ఆసీస్ 75రన్స్ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49 ఓవర్లలో 290 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఆసీస్ బ్యాటర్లలో అలెస్సా హెలీ(39), పోబి లిచ్ ఫీల్డ్(50), గార్డెనర్(74) రాణించారు. 291 పరుగుల లక్ష్య ఛేదనతో బ్యాటింగ్?కు దిగిన కివీస్ 215 పరుగులకే పరిమితమైంది. 43.3 ఓవర్లలోనే ఆలౌట్ అయ్యింది.

## పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

**టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలోని లలిత పబ్లిక్ హైస్కూల్లో సోమవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విశేషంగా అలరించింది. ఒకరోజు ప్రదర్శనలో ఎంతోమంది మంది విద్యార్థులు పాల్గొని అబ్బురపరిచే వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శిస్తూ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. పరిశోధనల్లో చురుకుగా వ్యవహరిస్తూ ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఆసక్తిగా తిలకించారు. వాటికి సంబంధించిన విశేషాలను చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. భౌతిక, రసాయన, జీవశాస్త్రంతో పాటు కంప్యూటర్, హోం సైన్స్ విభాగాల్లో రూపొందించిన పరికరాలు, నమూనాలు, వాటి పనితీరును విద్యార్థులు వివరించారు. కంప్యూటర్ రంగంలో మెటావర్స్ సాంకేతికతపై నేటితరం ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తోందని లేని వ్యక్తిని ఉన్నట్లుగా సృష్టించే ఈ గేమింగ్ ప్రక్రియ ద్వారా ఇంట్లో కూర్చునే ఫిజికల్ ఫిట్‌నెస్‌ను పెంపొందించుకోవచ్చని విద్యార్థులు వివరించారు. ఓట్స్‌తో తయారుచేసిన బలవర్థకమైన పిజ్జా, మంచి పోషకాలుండే పన్నీర్ ఫ్రాంకీస్, తక్కువ ధరలో తయారయ్యే హెర్బల్ కాస్మొటిక్ వస్తువులను ప్రదర్శించారు. ఫొటోగ్రఫీలో వస్తున్న ఆధునిక రంగుల హరివిల్లును ఆవిష్కరించారు. వ్యవసాయం, వైద్యరంగం, పండ్లు, కూరగాయలు , వివిధ రకాల ప్రయోగాల యొక్క ఉపయోగాలను విద్యార్థులు ఎంతో చక్కగా వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించేలా ఓపెన్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులను పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ , కరస్పాండెంట్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తమ్ముడి షాపు ముందు అక్క ధర్నా

- ఆదుకోవాలంటూ వేడుకోలు

**టీ మీడియా, డిసెంబర్ 23,గుంటూరు :**
శ్రీనివాసరావు తోటలో ఉంటే తులసమ్మ, అప్పారావు అక్కా తమ్ముళ్లు. పదేళ్ల క్రితం తులశమ్మ భర్త క్యాన్సర్ వ్యాధితో చనిపోయాడు. అయితే అప్పటి వరకూ తులసమ్మ చిన్న హొటల్ నిర్వహించేది. తులశమ్మ భర్త గుమాస్తాగా పనిచేసేవాడు. తులశమ్మ భర్తకు అనారోగ్యంగా ఉన్న సమయంలో నే తమ్ముడు అప్పారావు వచ్చి వారి దగ్గరున్న పది లక్షల రూపాయలు తీసుకొని పోస్టాఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేస్తానని తీసుకెళ్లాడు. సొంత తమ్ముడే కావడంతో ఆ డబ్బులు తులశమ్మ ఇచ్చి పంపించింది. ఆ తర్వాత తులశమ్మ వద్ద పలు దఫాలుగా ఇరవై లక్షల రూపాయలను వడ్డీగా తీసుకున్నాడు అప్పారావు. ఈ ఇరవై లక్షల రూపాయలకు గాను ప్రామిసరీ నోట్లు కూడా రాసిచ్చాడు. అయితే ప్రస్తుతం తులశమ్మ ఆరోగ్య పరిస్థితి సరిగా లేదు. కూతురి వద్దే నివసిస్తుంది. ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలంటే డబ్బులు కావాల్సి రావడంతో తమ్ముడి వద్దకు వెళ్లి డబ్బులివ్వాలంటూ అడిగింది. పోస్టాఫీస్‌లో పిక్స్ డ్ డిపాజిట్ తీసి ఇవ్వాలని అడిగింది. అయితే అసలు డిపాజిట్ తన పేరు మీదే లేదని చెప్పాడు తమ్ముడు అప్పారావు. అయితే వడ్డీకి తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరింది. ప్రస్తుతం తన వద్ద డబ్బులు లేవని ఇవ్వలేనంటూ తమ్ముడు అప్పారావు చెప్పాడు. వ్యాపారం చేసుకుంటూ డబ్బులు లేవని చెప్పడంతో తులశమ్మ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు ఇదిగో అదిగో అంటూ ఆమెను తిప్పుతున్నారు.ఇక లాభం లేదనుకొని అరండల్ పేటలోని అప్పారావు షాపు ఎదుట ఆందోళనకు దిగింది. సొంత తమ్ముడే మోసం చేశాడంటూ ప్లెక్స్ చేత పట్టుకొని ధర్నాకు దిగింది. ఇప్పటికైనా పోలీసులు స్పందించి తన డబ్బులు తనకు ఇవ్వాలని వేడుకుటుంది. అయితే పోలీసులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. సొంత తమ్ముడు షాపు ముందు అక్క ఆందోళనకు దిగటంతో ఏంజరిగిందంటూ స్థానికులు ఆరా తీస్తున్నారు.



# హైకోర్టులో మోహన్‌బాబుకు చుక్కెదురు

- ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

**టి మీడియా, డిసెంబర్ 23, హైదరాబాద్ బ్యూరో:**
సినీ నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. విలేకరిపై హత్యాయత్నం కేసులో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. పహాడీషరీఫ్ పీఎస్‌లో నమోదైన హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ మోహన్‌బాబు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ మరోసారి విచారణ చేపట్టారు. మోహన్‌బాబు తరఫున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ వాదనలు వినిపించారు.మోహన్?బాబు ముందస్తు బెయిల్? పిటిషన్?పై : మోహన్‌బాబు ప్రస్తుతం తిరుపతిలో ఉన్నారని, ఆయన విశ్వవిద్యాలయానికి సంబంధించిన పనులతో పాటు సినిమాకు సంబంధించిన కార్యక్రమాలు చూసుకుంటున్నారని ఆయన తరఫు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దుబాయ్‌లో ఉన్న తన మనవడిని చూసేందుకు వెళ్లి తిరిగి వచ్చి తిరుపతిలోనే ఉంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన గుండె, నరాల సంబంధిత సమస్యలతో పాటు మతిమరుపు వ్యాధితోనూ బాధపడుతున్నాడని బెయిల్ మంజూరు చేయాలని మోహన్?బాబు తరఫు న్యాయవాది కోరారు.ముందస్తు బెయిల్? ఇవ్వొద్దు' : గాయపడ్డ విలేకరి రంజిత్ ఘటన కంటే ముందు మోహన్‌బాబుకు తెలియదని, తెలియని వ్యక్తిని ఎందుకు హత్య చేయాలనుకుంటారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పోలీసులు ముందు సాధారణ సెక్షన్ కింద కేసు నమోదు చేసి ఆ తర్వాత హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఇది తగదని ఆయన కోర్టుకు తెలిపారు. రంజిత్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే మోహన్‌బాబుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేశామని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. మోహన్‌బాబును విచారించాల్సి ఉందని, ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని ఏపీపీ వాదించారు.ముందస్తు బెయిల్? పిటిషన్?ను కొట్టేసిన హైకోర్టు : విలేకరి రంజిత్ తరఫు న్యాయవాది సైతం ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును కోరారు. మోహన్‌బాబు మైకు తీసుకొని దాడి చేయడం వల్ల రంజిత్ చెవి భాగంలో తీవ్ర గాయాలయ్యాయని ఆస్పత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారన్నారు. ప్రస్తుతం ఆహారం తీసుకోవడంలోనూ రంజిత్ ఇబ్బంది పడుతున్నారని ఇంకా గాయం మానలేదని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌ను కొట్టేశారు. ట్రయల్ కోర్టులో విచారణకు హాజరైన సమయంలో బెయిల్ ఇవ్వాలని కింది కోర్టును ఆదేశించాలని మోహన్‌బాబు తరఫు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తిరస్కరించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేయడంతో పహాడీషరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న మోహన్ బాబుపై చట్టపరంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.



# శ్రీతేజ్ ను కాపాడండి

## -హాస్పిటల్ కు మెగాస్టార్

**టీ మీడియా,డిసెంబర్ 23,హైద్రాబాద్ బ్యూరో :** టాలీవుడ్ లో ఇప్పుడు సంధ్య థియేటర్ ఘటన ఏమలుపులు తిరుగుతుందో ఎవరు అంచనా వేయలేకపోతున్నారు. ఈ ఘటనలో రేవతి అనే ఒక మహిళ మృతి చెందడం సంగతి పక్కన పెడితే ఇప్పుడు గాయాలతో చికిత్స పొందుతున్న శ్రీ తేజ అనే బాలుడు విషయంలో సినిమా పరిశ్రమ చాలా వరకు భయపడుతుంది.అతనికి ఏదైనా జరిగితే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం మరింత సీరియస్ అయ్యే అవకాశం ఉంది. అల్లు అర్జున్ కూడా మరిన్ని ఇబ్బందులు ఖచ్చితంగా పడే అవకాశాలుంటాయి. సినిమా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ తో పాటుగా సంధ్య థియేటర్ యాజమాన్యం కూడా కచ్చితంగా చిక్కుల్లో పడే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఇప్పుడు ఆ బాలుడి ప్రాణం కాపాడే విషయంలో సినిమా పరిశ్రమ మొత్తం నానా కష్టాలు పడుతోంది. అందుకే సినిమా పెద్దలు కూడా ఆ బాలుడు చికిత్స పొందుతున్న హాస్పిటల్ యాజమాన్యంతో ఇప్పటికే చర్చలు జరిపారు. ఎంత ఖర్చైనా పర్వాలేదని అవసరమైతే విదేశాలకు కూడా పంపిద్దామని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఇక ఆ బాలుడిని పరామర్శించేందుకు తాజాగా పుష్ప సినిమా డైరెక్టర్ సుకుమార్ కూడా వెళ్ళాడు. అలాగే నిన్న అల్లు అరవింద్ కూడా ఆ బాలుడిని పరామర్శించారు. సుకుమార్ భార్య బాలుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. డిసెంబర్ 9న శ్రీ తేజ్ తండ్రికి ఐదు లక్షల సహాయం అందించారు. అటు అల్లు అరవింద్ కూడా బాలుడు విషయంలో కాస్త సీరియస్ గానే ఉన్నట్టు తెలుస్తోంది. ఎంతైనా ఖర్చు పెట్టడానికి అల్లు అరవింద్ రెడీ అవుతున్నారు. ఆ బాలుడికి జరగడానికి జరిగితే మాత్రం కచ్చితంగా మరోసారి అల్లు అర్జున్ పై మరో కేసు నమోదయ్య అవకాశం ఉంటుంది. అందుకే అల్లు అరవింద్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



అప్పుడు కచ్చితంగా అరెస్టు చేయడమే కాకుండా మరిన్ని ఇబ్బందులు అల్లు అర్జున్ ఎదుర్కొక తప్పదు అనే అభిప్రాయాలు వినపడుతున్నాయి. దీనితో సినిమా పరిశ్రమ కూడా భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయమనే అభిప్రాయం ఉన్న నేపథ్యంలో సినిమా వాళ్ళందరూ ఆ హాస్పిటల్ కు పరుగులు తీస్తున్నారు. శ్రీతేజను పరామర్శించడానికి మెగాస్టార్ చిరంజీవి కూడా వెళ్ళనున్నారట. అలాగే రామ్ చరణ్ తో కలిసి వరుణ్ తేజ్ కూడా హాస్పిటల్ కి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక సంధ్య థియేటర్ ఘటన విషయంలో అల్లు అర్జున్ కు బెయిల్ రావడంతో తెలంగాణ పోలీసులు ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నారు. త్వరలోనే అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశం కనబడుతోంది.



## మాజీ ప్రధానికి ఘన నివాళులు

**టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞశాలి దివంగత నేత పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. పీవీ నరసింహారావు దేశానికి ఆయన చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకున్నారు. సంస్కరణలతో సంక్షోభ కళాని జయించి దేశాన్ని ముందుకు నడిపించిన పాలన సమర్థులు పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఆయన అమలు చేసిన సంస్కరణలు దేశగతిని మార్చాయి. కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు సామర్థ్యాన్ని గుర్తించి దేశ ప్రధానమంత్రిగా నియమించింది. అలాంటి గొప్ప నాయకుని వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు , వనపర్తి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న బి.రాములు యాదవ్

**టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :**
తాటిపాముల తొగుట వెంకటస్వామి వనపర్తి పట్టణంలో దశ దిశ కర్మ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖలీల్ , ఏ రాములు , ఆర్టీసీ చంద్రయుడు, తెలుగు శామ్, తెలుగు వెంకటస్వామి, తొగుట వెంకటయ్య, తొగుట ఆదినారాయణ, అమీన్, నవీన్ కుమార్, తెలుగు శ్రీనివాస్, తోగుట రాజు, శంకర్,భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- యం.గంగాధర్ యాదవ్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్

**టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను మండల యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ యం గంగాధర్ యాదవ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ యం గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఎవరు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.డిసెంబర్ 31 వరకు సర్వే కొనసాగుతుందని అనంతరం గ్రామంలో అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముంత మద్దిలేటి, మున్నూరు మన్యం, లక్ష్మణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'అల్లు అర్జున్ చెప్పింది అబద్ధం

(మొదటిపేజీ తరువాయి..)
అవాస్తవాలేనని దుయ్యబట్టారు.

**బహిరంగ క్షమాపణలు చెప్పాలి**
ఇప్పటి వరకు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించిందని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వమే చూసుకుంటుందని వెల్లడించారు. అవసరమైతే విదేశాల నుంచి వైద్యులను రప్పించి మెరుగైన వైద్యం కల్పిస్తామని తెలిపారు. రూ.25 లక్షలు బాధిత కుటుంబానికి ఇచ్చామని అల్లు అర్జున్ అంటున్నారని కానీ కేవలం రూ. 10 లక్షల డీడీలు మాత్రమే ఇచ్చారన్నారు. ఈ విషయంలో హీరో అల్లు అర్జున్ కచ్చితంగా మృతురాలు రేవతి కుటుంబానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్? చేశారు.ప్రతిపక్షాలు అలా చేయడం బాధాకరం : చేయని పనులను చేసినట్లు ప్రచారం చేసుకోవడం కేవలం అల్లు అర్జున్?కే చెల్లుతుందన్నారు. ప్రతిపక్షాలు అల్లు అర్జున్?కు అనుకూలంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అక్కడ చనిపోయిన కుటుంబ పరిస్థితి వారికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఆర్యవైశ్యులు అంటే ప్రతిపక్షాలకు అంత చిన్నచూపేందుకని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అవసరమయ్యే ఆర్యవైశ్యులు ఇలాంటి సమయంలో ప్రతిపక్షాల కంటికి కనిపించకపోవడం బాధాకరమన్నారు.అల్లు అర్జున్?కు మద్దతిచ్చిన బీజేపీ, బీఆర్?ఎస్? పార్టీలకు వైశ్యులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఆయా పార్టీలలో ఉన్న వైశ్యులు ఒకసారి పునరాలోచించాలని కోరారు. ఆర్యవైశ్యులకు రాజకీయంగా అవకాశాలు కల్పించేది కేవలం కాంగ్రెస్? పార్టీయే అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గానీ, సీఎం రేవంత్ రెడ్డికి గానీ నటుడు అల్లు అర్జున్?పై ఎలాంటి కక్ష లేదని అన్నారు. అన్యాయం జరిగిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అల్లు అర్జున్ వెంటనే ఆ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని ఛైర్?పర్సన్? సుజాత డిమాండ్ చేశారు.